క్లుప్తంగా

పంచారామ క్షేత్రంలో జ్యోతిర్లింగార్చన


సామర్లకోట పంచారామ క్షేత్రంలో నిర్వహించిన జ్యోతిర్లింగార్చన

సామర్లకోట: కార్తిక మాసం సందర్భంగా పంచారామ క్షేత్రమైన బాలాత్రిపుర సుందరి సమేత కుమారారామ భీమేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దీపారాధన సంఘ సభ్యులు జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. భక్తులు ఆలయంలో దీపాలను వెలిగించారు. ఆలయంలో లక్షపత్రి పూజలు చేసుకున్న కుటుంబ సభ్యులు జ్యోతిర్లింగార్చనలో దీపాలను వెలిగించారు. సాయంత్రం ఆలయంలోని ధ్వజస్తంభం వద్ద దవులూరి చారిటబుల్ ట్రస్టు అధినేత దవులూరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. ఉత్సవాల ప్రత్యేకాధికారి అల్లు వెంకటదుర్గభవాని, ఈఓ డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూజలు చేశారు.

మెగా వైద్య శిబిరంలో 300 మందికి సేవలు


శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దాపురం: కాకినాడ మెడికవర్, మండలంలోని కాండ్రకోట జగదీష్ మెడికల్ స్టోర్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. పీఎంపీ వైద్యులు రాయవరపు జగదీష్, సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మెడికవర్ ఆస్పత్రి వైద్యులు రామ్మూర్తి, విజయ్‌కుమార్, అభిలాష్, వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాండ్రకోట, మర్లావ, సిరివాడ, గుడివాడ, ఉలిమేశ్వరం, తూర్పుపాకలు, చదలాడ, తిరుపతి గ్రామాల నుంచి సుమారు 400 మంది వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ


బుర్రకథలో బహుమతులు పొందిన విద్యార్థులు

కొత్తపల్లి: కాకినాడ జేఎన్‌టీయూకేలో నిర్వహించిన క్రీడ పిల్లల పండుగ పోటీల్లో స్థానిక వీవీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి బహుమతులు గెలుచుకున్నారు. తమ విద్యార్థులు బుర్రకథ ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ అనిశెట్టి తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఆయిల్‌పాం రైతులు మెళకువలు పాటించాలి

ఉద్యాన శాఖాధికారి శైలజ


సదస్సులో మాట్లాడుతున్న ఏపీఎంఐపీ పీడీ వరప్రసాద్

పిఠాపురం: ఆయిల్‌పాం సాగులో రైతులు విధిగా మెళకువలు పాటించాలని తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని పిఠాపురం ఉద్యాన శాఖాధికారి కేఎస్ శైలజ రైతులకు సూచించారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు ఆయిల్‌పాం కాటా వద్ద మంగళవారం ఉద్యాన శాఖ, పెద్దాపురం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌పాం రైతుల అవగాహన సదస్సులో ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం రాయితీలు ఇస్తున్న బిందు సేద్యం పరికరాలను, మొక్కలు, ఎరువులు రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీఎంఐపీ పీడీ వరప్రసాద్ మాట్లాడుతూ మొక్కల పెంపకం, తెగుళ్ల నివారణ, గెలల కోతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బిందుసేద్యం, నాణ్యతలపై రైతులకు వివరించారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ బి.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

7 నుంచి ఏబీవీపీ జాతీయ మహాసభలు

బాలాజీచెరువు: ఢిల్లీలో డిసెంబర్ ఏడు నుంచి పదో తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ నాయకులు కోరారు. మంగళవారం జేఎన్‌టీయూకే వీసీ చాంబర్‌లో వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఉన్న ఏబీవీపీ 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాలుగు రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారనే..

- జనం జగన్‌ను కోరుకుంటున్నారు
- ఎమ్మెల్యే పెండెం దొరబాబు


డ్రైవర్స్ కాలనీలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు


సామర్లకోట గాంధీచౌక్‌లో పథకాల బోర్డును ఆవిష్కరించిన దొరబాబు

పిఠాపురం: మాట ఇచ్చారంటే నిలబెట్టి తీరుతారు.. చెప్పిన దానికంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తారు కాబట్టే ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. పిఠాపురం డ్రైవర్స్ కాలనీలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలసి ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. వార్డు సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో ఉన్న బోర్డును ఆవిష్కరించారు. ప్రతి ఇంటికీ వెళ్లిన ఆయన ఆయా ఇళ్ల వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలో వివరించారు. అనంతరం ఆయన వార్డులో పల్లె నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా దొరబాబు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్దినీడి సుజాత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పచ్చిమళ్ల జ్యోతి, గండేపల్లి బాబీ, వార్డు కౌన్సిలర్ బోనాసుల శివ, కొత్తపల్లి బుజ్జి, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాల సారథి జగన్

సామర్లకోట: అర్హులకు సంక్షేమ ఫలాల సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. స్థానిక గాంధీచౌక్ రైతు భవనంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్‌చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, కౌన్సిలరు యార్లగడ్డ జగదీష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గుణ్ణం రాజబ్బాయి, సొసైటీ అధ్యక్షుడు మేకా శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. ముఖ్యఅతిథి దొరబాబు మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటే, అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారని తెలిపారు. అమలు కాని హామీలతో ప్రతిపక్ష పార్టీలు ప్రజల ముందుకు వస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దాపురం నియోజకవర్గం నుంచి స్థానికుడైన తనకు అవకాశమిచ్చారని, తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో లబ్ధిదారుల జాబితా బోర్డును ఆవిష్కరించి, గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. తర్వాత పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, స్వయంభారపు వీరభద్రరావు, నేతల హరిబాబు, చిట్టుమాని రాఘవ, సేపెని సురేష్, గృహ సారథుల కన్వీనర్ ఇరుసుమళ్ల సాయి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ వారా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి గెలిస్తే ప్రజలకు మరింత లబ్ధి


కొమరగిరి గ్రామ సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దాపురం: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జరుపుతున్న సంక్షేమాభివృద్ధి పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. రెండోసారి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. మండలంలోని గోరింట గ్రామ సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీ విజయానికి నాంది పలకాలని కోరారు. జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, గృహ సారథుల మండల కన్వీనర్ గోపు మురళి, పార్టీ గ్రామ అధ్యక్షుడు బర్రె రామ గోవిందు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తొలుత పార్టీ జెండా, పథకాల బోర్డును దొరబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు చినబాబు, బెంజిమెన్, లక్కాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పథకం అందని కుటుంబమే లేదు

కొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించారని సర్పంచ్ కందేపల్లి సత్యశ్రీ అన్నారు. మండలంలోని కొమరగిరి సచివాలయం-2లో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. గృహ సారథులకు, సచివాలయ కన్వీనర్లకు పార్టీ సమకూర్చిన కిట్లను ఆయన పంపిణీ చేశారు. సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓ పీఆర్‌డీ భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి వారిజ, పలు శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు

కొత్తపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌ను ఉచితంగా అందిస్తోందని సర్పంచ్ పులి జయబాబు అన్నారు. మండలంలోని అమరవల్లిలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అధికారులు ప్రజలకు వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు 17 సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట నారాయణ, ఈఓ పీఆర్డీ భాస్కరరావు, మండల విద్యాశాఖాధికారి వేణుగోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సంధ్య, యూనియన్ బ్యాంకు మేనేజర్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉజ్జీవ మహాసభలను విజయవంతం చేయాలి

సామర్లకోట: మండల పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం రాత్రి ప్రారంభమైన 32వ వార్షిక ఉజ్జీవ మహాసభలను విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు కోరారు. సంఘ అధ్యక్షుడు పి.ఆనందబాబు, కార్యదర్శి కె.కిషోర్‌బాబు, కోశాధికారి పి.బన్నుప్రసాద్, ఉపాధ్యక్షుడు పి.జ్ఞానరాజు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మహాసభలు, క్రిస్మస్ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. డిసెంబరు ఒకటి వరకు జరిగే ఈ సభల్లో దైవ సువార్త ప్రసంగికులు చార్లెస్ పి.జాకబ్(విజయవాడ), పెద్దాపురం బైబిల్ మిషన్ సహాయ కార్యదర్శి జీఆర్ ఇమ్మానియేల్, బెంగళూరుకు చెందిన జోయల్ ఎస్.బాబ్, కె.బెన్నీప్రసాద్ ఆరాధన ప్రసంగాలు అందజేస్తారని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- రూ 2.5 కోట్లతో మండల అభివృద్ధి


బి.ప్రత్తిపాడులో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. పిఠాపురం మండలంలో మంగళవారం ఆయన సుడిగాలి పర్యటన చేసి సుమారు రూ.2.5 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన నిర్మించనున్న పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మండలంలోని బి.ప్రత్తిపాడులో రూ.37.1 లక్షల జల్ జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న ఇంటింటికీ కుళాయి కనెక్షన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.80 లక్షలతో నిర్మించనున్న ఇంటింటికీ కుళాయి కనెక్షన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పిఠాపురం మండలం భోగాపురంలో రూ.1.16 కోట్లతో నిర్మించిన ఇంటింటికి కుళాయి కనెక్షన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక ప్రజలు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి గ్రామంలోను ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈసీ ఆదేశాలు తప్పక పాటించాల్సిందే..

ఆర్డీవో జేఎస్ రామారావు


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రామారావు

పెద్దాపురం: ఎన్నికల కమిషన్ ఆదేశాలను కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జేఎస్ రామారావు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఛాంబర్‌లో ప్రతి మంగళవారం నిర్వహించే ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలపై ప్రజాప్రతినిధులు మరింత అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో 2,08,930 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వీటిలో పురుషులు 1,03,001 మంది, స్త్రీలు 1,05,916 మంది, ఇతరులు 13 మందితో జాబితాను ప్రచురించినట్టు వివరించారు. అనంతరం ఓటర్ల జాబితా విధానంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, మేనేజర్ జ్యోతిరాణి, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు(వైఎస్సార్ సీపీ), రంధి సత్యనారాయణ (టీడీపీ) చింతా శ్రీనివాసరావు (వైఎస్సార్ సీపీ)తో పాటు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో నేడు తెప్పోత్సవం

- ఆలయ కోనేరులో నిర్వహణ
- ఏర్పాట్లు చేసిన యంత్రాంగం


పంచారామ క్షేత్ర కోనేరులో చేస్తున్న తెప్పోత్సవ ఏర్పాట్లు


విద్యుద్దీప కాంతుల్లో సామర్లకోటలోని పంచారామ క్షేత్రం

సామర్లకోట: కార్తిక మాసం స్వామి వారి జన్మ నక్షత్రమైన ఆరుద్రను పురస్కరించుకుని బుధవారం రాత్రి తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ట్రస్టు బోర్డు చైర్మన్ మట్టపల్లి రమేష్‌బాబు, ఈఓ డి నాగమల్లేశ్వరరావు తెలిపారు. దాతలు కటకం సతీష్, సురేష్ దంపతుల ఆధ్వర్యంలో తెప్పోత్సవం జరుగుతుంది. తెల్లవారు జామున స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఉంటాయి. ఆలయ కోనేరులో తెప్పోత్సవం ఉంటుంది. ఈ మేరకు పంటును హంస వాహనంగా రూపొందిస్తున్నారు. ఈ వాహనాన్ని విద్యుద్దీపాలు, పూలతో అలంకరించి, స్వామివారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి, కోనేరులో మూడు పర్యాయాలు తిప్పుతారు. ముందుగా కోనేరు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామివారికి, అమ్మవార్లకు వేద మంత్రాలతో పూజలు నిర్వహిస్తారు. హంస వాహనంపై తెప్పోత్సవంలో ఎనిమిది మందికి మాత్రమే అనుమతి ఉంటుందని ఈఓ తెలిపారు. ఈ క్రమంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామన్నారు. తెప్పోత్సవం ముగిశాక దాతల ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరుగుతుంది.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ఏపీఎస్ఐఆర్‌డీ అండ్ పీఆర్ డైరెక్టర్ మురళి


మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇస్తున్న మురళి

సామర్లకోట: రెండు రోజుల పాటు మాస్టర్ ట్రైనర్లకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎస్ఐఆర్‌డీ అండ్ పీఆర్ డైరెక్టర్ జె.మురళి అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని సీనియర్ పంచాయతీ కార్యదర్శులను మాస్టర్ ట్రైనర్లుగా ఎంపిక చేసి, విస్తరణ శిక్షణ కేంద్రంలో ఇస్తున్న రెండో రోజు మంగళవారం శిక్షణలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రజల చేయాలనుకున్న సేవలపై దృష్టి సారించాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు సరైన సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేరేలా మాస్టర్ ట్రైనర్లు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లు మండలాల్లో డిసెంబర్ 4 నుంచి మూడు బ్యాచ్‌ల్లో శిక్షణ ఇవ్వాలన్నారు. మొదటగా ఏజెన్సీ ఏరియాలో శిక్షణ ప్రారంభించాలని సూచించారు. కేంద్రం ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్, ఏపీఎస్ఐఆర్‌డీ అండ్ పీఆర్ డీడీ రాజ్యలక్ష్మి, ఈటీసీ ఫ్యాకల్టీలు పి.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, శ్రీదేవి, నిహారిక పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

- హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు
- ఉండూరులో రూ.1.05 కోట్లతో ప్రారంభోత్సవాలు


ఉండూరులో ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన దవులూరి దొరబాబు

సామర్లకోట: ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం ఉండూరు గ్రామంలో రూ.1.05 కోట్లతో నిర్మించిన రెండు హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రం, సచివాలయాలను సర్పంచ్ సత్యాడి ధనలక్ష్మి, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, వైస్ ఎంపీపీ పేర్పిడి వెంకట్రాయుడు, ఎంపీడీఓ డి.శ్రీలలిత, వేట్లపాలెం పీహెచ్‌సీ డాక్టర్ శ్రీహిమవతితో కలిసి దొరబాబు ప్రారంభించారు. ప్రభుత్వ భవనాల సముదాయం వద్ద మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పార్టీ, కులమతాలకు తావు లేకుండా, అన్ని సంక్షేమ పథకాలను అందరికీ సచివాలయాల ద్వారా అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయడానికి వలంటీర్లు నిరంతరం పనిచేస్తుండగా, ఆ వ్యవస్థను రద్దు చేయాలని టీడీపీ నాయకులు కోర్టును ఆశ్రయించారని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందడం వారికి ఇష్టం లేదని స్పష్టం చేశారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలతో జరిగిన అవినీతిని దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమయ్యేలా చేశారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల వారి వైద్యం కోసం హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారన్నారు. రైతుల పంటను గ్రామాల్లోనే విక్రయించేలా ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం విపక్ష నేతలకు లేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అమలు సాధ్యంకాని హామీలిస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. సుమారు 40 ఏళ్లుగా నియోజకవర్గంలో స్థానికేతరులే ఎమ్మెల్యేగా ఉండడంతో, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పెద్దాపురం నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశం తనకు కల్పించారని దొరబాబు తెలిపారు. తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కర్రి బుజ్జి, మండల అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, ఎలిశెట్టి నరేష్, తలారి దొరబాబు, నాగనబోయిన రాజబాబు, పెద్దాపురం జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, రైతు కిసాన్ సంఘ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి, సొసైటీ అధ్యక్షులు నర్ల కొండలరావు, వీరెంరెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.

జనవరి 6 నుంచి జాతీయ స్థాయి లాన్ టెన్నిస్ పోటీలు

ఏర్పాట్లను పరిశీలించిన ఆర్జేడీ నాగమణి


పోటీల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్జేడీ నాగమణి తదితరులు

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జనవరి 6 నుంచి 10 వరకు లాన్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నారు. పోటీల ఏర్పాట్లను ఆర్జేడీ నాగమణి మంగళవారం పరిశీలించారు. అండర్-19లో జాతీయస్థాయిలో ఉమ్మడి తూర్పుగోదావరి పరిధిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. స్థానిక జిల్లా క్రీడా మైదానం, జేఎన్టీయూకే స్పోర్ట్స్ కాంప్లెక్స్, డీమార్ట్ వెనుక ఉన్న మున్సిపల్ లాన్‌టెన్నిస్ కోర్టులను కోచ్‌లతో కలిసి ఆర్జేడీ పరిశీలించారు. ఎస్‌జీఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు, డీఎస్‌ఏ సీఈఓ, చీఫ్‌కోచ్ శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

2న రోలర్ స్కేటింగ్ ఎంపికలు

పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 11, 14, 17 ఆధ్వర్యంలో డిసెంబరు 2న జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు సమాఖ్య కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. బాలురు, బాలికల విభాగంలో జరిగే ఈ ఎంపికలు కాకినాడలోని జిల్లా క్రీడామైదానంలో మధ్యాహ్నం రెండుకు ప్రారంభమవుతాయన్నారు.

సంఘ సంస్కర్త ఫూలేకు నివాళులు


ఫూలేకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దొరబాబు తదితరులు

పిఠాపురం: అణగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం పోరాటాలు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మంగళవారం పూలే వర్ధంతిని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్ర పటానికి నివాళులర్పించిన నేతలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు కార్యకర్తలు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

ఇంధనాన్ని భావితరాలకు అందిద్దాం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్, సిరి ఎక్సర్జీ కార్బన్ అడ్వయిజరీ సర్వీసెస్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించే రేటింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు హాజరై మాట్లాడుతూ విద్యుత్‌ను ఆదా చేసే గృహోపకరణాలపై ప్రజల్లో అవగాహన కల్పించి భావితరాలకు ఇంధన వనరులు అందించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. విద్యుత్ ఆదా చేసే ఉపకరణాలపై అవగాహన కల్పిస్తున్న సిరి ఎక్సర్జీ కార్బన్ అడ్వయిజరీ సర్వీస్ కృషి అభినందనీయమన్నారు. రిజిస్ట్రార్ సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను ఆదా చేసే ఉపకరణాలను వినియోగించాలన్నారు. అనంతరం సిరి ఎక్సర్జీ కార్బన్ అడ్వయిజర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.సుబ్రమ్మణ్యం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఇంధన వనరుల పొదుపు గురించి వివరించి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్, ఐవీ రమేష్‌కుమార్, స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ప్రతినిధి సుమంత్ పాల్గొన్నారు.